# వాస్తవం

డిజిటల్ పత్రిక

ఉన్నది ఉన్నట్లుగా

బుధవారం
11.02.2026

డెయిలీ.కామ్

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి



మానసాని కృష్ణా రెడ్డి



చదవండి..చదివించండి
నిఖార్సయిన పత్రిక
9618616110



## విలేకర్లు కావలెను

సీనియర్ జర్నలిస్ట్
మానసాని కృష్ణా రెడ్డి
సంపాదకత్వం,సారథ్యంలో
నీతిని వీడకుండా
నిజాన్ని కప్పిపుచ్చకుండా
ఉన్నది ఉన్నట్లుగా
5యేండ్లుగా
నిరాటకంగా వెలువడుతూ
రెండు తెలుగు రాష్ట్రాల్లో
అశేష పాఠాకాదరణ పొందిన
నిఖార్సయిన
తెలుగు డిజిటల్ దినపత్రిక
వాస్తవం మీడియాకు
ఖాళీల మేర విలేకర్లు కావలెను

వాస్తవం
ఉన్నది ఉన్నట్లుగా
2025-12-27
https://www.vasthavam.com/

### అదుపులేని విమర్శలు

సీఎం రేవంత్ రెడ్డి నోటి నుంచి తీవ్రమైన భాష రావడం దురదృష్టకరం.తాజాగా కొడంగల్ వేదిక మీద నుంచి కేసీఆర్, కేటీఆర్,హరీష్ రావుల మీద సీఎం రేవంత్ రెడ్డి వాడిన తీవ్ర పదజాలంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# అనవసర శపథాలు

## సీఎం నోటి నుంచి ఆ మాటలా?



2

సీఎం రేవంత్ రెడ్డి తన ప్రతిష్ఠను తనే తగ్గించుకునేవిధంగా మాట్లాడుతున్నారు. తరచూ ఆయన మాజీ సీఎం కేసీఆర్ మీద వాడుతున్న భాష పూర్తిగా అభ్యంతరకరంగా ఉంటోంది. రేవంత్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు వాడిన భాషనే సీఎం అయిన తర్వాత కూడా కొన సాగిస్తుండటం గమనార్హం. సీఎం హెూదాలో ఉన్న వ్యక్తి నుంచి వచ్చే ప్రతీ మాటను ప్రజలు సీరియస్‌గా తీసుకుంటారు.

- బీఆర్ఎస్‌కు పడింది కామానే..
- అధికారపక్షానికి ప్రధాన ప్రత్యామ్నాయం కారే
- కారు,కమలం కలిసే ఛాన్స్?
- హామీల అమలుతోనే రేవంత్‌కు భవిష్యత్
- జనంలో చాపకింద నీరులా సర్కార్ వ్యతిరేకత
- క్షేత్రస్థాయిలో ఉన్న నిజం అదే
- అదుపులేని విమర్శలతో అనర్థమే





కె.ఆర్
ఉన్నమాట

వివరాలకు..
9618616110
8074124190

# వాస్తవం

డెయిలీ.ఇన్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్
పత్రిక

# వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు

**రెండో వార్డులో కొత్త బోరు ప్రారంభించిన సర్పంచ్ సత్తమ్మ రమేష్**

**మార్కుక్ : వాస్తవం**



వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామంలో ఎక్కడా తాగునీటి కొరత ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు గ్రామ సర్పంచ్ సత్తమ్మ రమేష్ తెలిపారు. మంగళవారం గ్రామ రెండో వార్డులో నూతనంగా బోరు బావి తవ్వించి, మోటర్ బిగించి ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రజల నమ్మకంతో తనను గెలిపించినందుకు వారికి ఎలాంటి మౌలిక వసతుల సమస్యలు రాకుండా చూసుకోవడం తన బాధ్యతగా భావిస్తున్నానని సర్పంచ్ పేర్కొన్నారు. ముఖ్యంగా వేసవిలో తాగునీటి సమస్య తీవ్రతరం కాకుండా ప్రతి వార్డుపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ప్రేమలత సంతోష్, పంచాయితీ కార్యదర్శి సత్యనారాయణ, వార్డు సభ్యులు ఉప్పరి కరుణాకర్, పుట్ట సత్యనారాయణ, నాయకులు రెడ్డమైన ముత్యాలు, చింతకాయల రవి, కరుణాకర్, లక్ష్మణ్ రాజు, కుమ్మరి పాండు, దండు కృష్ణ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత పశు వైద్య శిబిరం

**గర్భ నిర్ధారణ, కృత్రిమ గర్భధారణ**

**గోపాలమిత్రుల సేవలు వినియోగించుకోవాలి**

**డాక్టర్ శిరీష**

**మర్కుక్ : వాస్తవం**



మండలంలోని పాడి రైతులు ఉచిత పశు వైద్య శిబిరాలు, గోపాలమిత్రల సేవలను వినియోగించుకోవాలని మర్కుక్ మండల వైశ్య వైద్యాధికారి డాక్టర్ శిరీష రైతులకు తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని చేబర్తి గ్రామంలో పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాడి పశువులకు గర్భకోశ సంబంధిత వ్యాధుల నివారణ చికిత్సలు, గర్భ నిర్ధారణ పరీక్షలు, కృత్రిమ గర్భధారణ సేవలు అందించారు. దూడల్లో నట్టల (పురుగుల) నివారణకు మందులు పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్ శిరీష మాట్లాడుతూ ఈ సేవల ద్వారా పాల దిగుబడి పెరగడంతో పాటు పశువుల ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. పాడి రైతులు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పశు వైద్య శిబిరాలు, గోపాలమిత్రుల సేవలను పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. పశువులకు సమయానికి గర్భ నిర్ధారణ, కృత్రిమ గర్భధారణ చేయించడం ద్వారా మధ్యకాలంలో నష్టం తగ్గి, స్థిరమైన ఆదాయం లభిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ర్యాకం యాదగిరి, ఉపసర్పంచ్ బొగ్గుల శ్రీకాంత్, డాక్టర్ వినయ్, వి ఎల్ ఓ భాస్కర్, ఓఎస్ కృష్ణ, గోపాలమిత్ర సూపర్వైజర్ భాస్కర్ గౌడ్, గోపాలమిత్రలు కిషన్, యాదగిరి, పాడి రైతులు కొండ గాలేష్, సత్తయ్య, యాదగిరి, బిక్షపతి గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు.

# వార్డు అభివృద్ధి పరిచే నాయకున్ని ఎన్నుకోండి

**15వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి చిట్టిబాబు**

**వాస్తవం : ఆందోల్**



వాడును అభివృద్ధిపరిచే నాయకున్ని ఎన్నుకోవాలని అందోల్ జోగిపేట మున్సిపల్ 15వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ఆకుల చిట్టిబాబు అన్నారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా 15వ వార్డును కంటికి రెపలా చూసుకుంటున్నానని ముఖ్యంగా నా వార్డు ప్రజలే దేవు ళ్ళుగా భావించి అహర్నిశల్లో వారి శ్రేయస్సు కోరే అభ్య ర్థిగా మీ ఆశీర్వాదాలు ఉంటే ఈసారి నన్ను 15వ వా ర్డులో గెలిపించి అభివృద్ధి బాట లకు శ్రీకారం చుట్టాలని కోరారు. గతంలో పక్కనే గల 17వ వార్డు నుండి పోటీ చేసి గెలిచి అక్కడ ఆ వార్డును అందోల్ జోగిపేటలోనే తిరుగులేని అభివృద్ధి సాధించామని జోగిపేట లోని 20 వార్డుల లోని ప్రజలు నివ్వేరా పోయేలా అభివృద్ధి సాధించామని తెలిపారు. ముఖ్యంగామంత్రి దామోదర్ రాజనర్సింహా ఆశీస్సులతో అక్కడ దశాబ్ద కాలంగా సేవలు చేస్తూనే ఉన్నానన్నారు. చివరినిమిషంలో రిజర్వే షన్ అనుకూలించక పక్కవాడైన 15 వార్డుకి వచ్చామని ఈ వాడు ప్రజలందరికీ తెలుస ని 17 వార్డు మరిపించే రీతిలో 15వ వార్డును కూడా అభివృద్ధి పథంలో నడిపిస్తానని అది వాడు ప్రజలందరికీ తెలుసని నాపై నమ్మకం ఉంచి 15వ వార్డు నుండి నన్ను భారీ మెజారిటీతో గెలిపించాలని నా వార్డు ప్రజలను కోరుతున్నానని పే ర్కొన్నా రు. ఆ వార్డు ఈ వార్డు అనే తేడా లేకుండా 20 వార్డులలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన జోగిపేట ప్రజలను కోరారు.


జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల

ప్రకటనల కోసం సంప్రదించండి

8074124190

వాస్తవం


# పాములపర్తిలో కనువిప్పు కార్యక్రమం

**చట్టాలు, సైబర్ నేరాలపై ప్రజలకు**

**అవగాహన కల్పించిన పోలీసులు**



**మార్కుక్ : వాస్తవం**

మార్కుక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పాములపర్తి గ్రామంలో ప్రజల్లో చట్టాలపై అవగాహన పెంపొందించేందుకు పోలీసులు 'కనువిప్పు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పెరుగుతున్న సామాజిక రుగ్మతలు, సైబర్ నేరాలు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై గ్రామస్తులకు స్పష్టమైన సమాచారం అందించారు. ఈ సందర్భంగా మర్కుక్ ఎస్ఐ దామోదర్ మాట్లాడుతూ, గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం ఎంతో కీలకమని తెలిపారు. ఏవైనా అనుమానాస్పద ఘటనలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, యువత వ్యసనాలకు దూరంగా ఉండి బాధ్యతాయుత పౌరులుగా మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫూరా తిరుపతి, గ్రామ ప్రజా ప్రతినిధులు, పోలీస్ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

**మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు**

# సర్వం సిద్ధం

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**



**వాస్తవం : జైపూర్**

2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ఈ నెల 11వ తేదీన పోలింగ్ నిర్వహణకు జిల్లాలోని 1మున్సిపల్ కార్పొరేషన్, 4 మున్సిపాలిటీలలో అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో 60 డివిజన్లకు గాను 265 పోలింగ్ కేంద్రాలు, బెల్లంపల్లి మున్సిపాలిటీలో 34 వార్డులకు గాను 68 పోలింగ్ కేంద్రాలు, చెన్నూర్ మున్సిపాలిటీలో 18 వార్డులకు గాను 36 పోలింగ్ కేంద్రాలు, క్యాతనపల్లి మున్సిపాలిటీలో 22 వార్డులకు 45 పోలింగ్ కేంద్రాలు, లక్సెట్టిపేట మున్సిపాలిటీలో 15 వార్డులకు గాను 30 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఒక బృందానికి 1 పి.ఓ., 1 ఎ.పి.ఓ. 3 ఓ.పి.ఓ.ల చొప్పున రాండమైజేషన్ ప్రక్రియ ద్వారా అధికారుల బృందాలను కేటాయించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల విధులు కేటాయించబడిన సర్వీస్ ఓటర్లు తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకునేలా పోస్టల్ బ్యాలెట్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపార

# స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

**అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు**

**పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి**

**జిల్లా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్**

**వేములవాడ, సిరిసిల్ల పోలింగ్ సామగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల పరిశీలన**




**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిల్లోని ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు బుధవారం సిరిసిల్ల, వేములవాడలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించనున్న సందర్భంగా వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల, సిరిసిల్ల గీతానగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన పోలింగ్ సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో జిల్లా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్, జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల సామగ్రి తీసుకున్న అధికారులు, సిబ్బందితో మాట్లాడారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఎన్నికల అధికారులు, సిబ్బందికి శిక్షణ ఇచ్చామని వెల్లడించారు. ఎస్ఈసీ నిబంధనలకు మేరకువిధులు నిర్వర్తించాలని సూచించారు. పోలింగ్ అధికారులు, సిబ్బంది బ్యాలెట్ పేపర్, బ్యాలెట్ బాక్స్ లు చెక్ చేసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించామని తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. పోలింగ్ కేంద్రం పరిధిలో 100 మీటర్ల వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉంటుందని స్పష్టం చేశారు. మొబైల్ ఫోన్ లకు అనుమతి లేదని స్పష్టం చేశారు. దివ్యాంగులకు ర్యాంపు, వీల్ చైర్ సౌకర్యం కల్పించామని తెలిపారు.సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలోని ఓటర్లు అందరు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్సులు,బ్యాలెట్ పేపర్ అకౌంట్,పీఓ డైరీ రిసెప్షన్ కేంద్రాల్లో అప్పగించాలని వివరించారు.ఈ నెల 13 వ తేదీన సిరిసిల్ల,వేములవాడ సినారే కళామందిర్‌లో కౌంటింగ్ కోసం అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 39 వార్డులు, వేములవాడ మున్సిపల్ పరిధిలో 28 వార్డులు ఉన్నాయని, సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 117, వేములవాడ మున్సిపల్ పరిధిలో 58 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 39,942 మంది పురుషులు, 42,011 మంది మహిళా ఓటర్లు, 06 ఇతర ఓటర్లు ఉన్నారని, మొత్తం ఓటర్లు 81,959 మంది ఉన్నారని వెల్లడించారు. అలాగే వేములవాడ మున్సిపల్ పరిధిలో 19,580 మంది పురుషులు,21,279 మంది మహిళా ఓటర్లు, 18 ఇతర ఓటర్లు,మొత్తం ఓటర్లు 40,877 మంది ఉన్నారని తెలిపారు.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో రిజర్వ్ స్టాఫ్ తో కలిపి రిటర్నింగ్ అధికారులు 15, వేములవాడ మున్సిపల్ పరిధిలో రిటర్నింగ్ అధికారులు 12 కలిపి మొత్తం 27 మందికాగా, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 15, వేములవాడ మున్సిపల్ పరిధిలో 12 కలిపి మొత్తం 27 మందిని నియమించామని తెలిపారు.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో ప్రిసైడింగ్ అధికారులు 140, వేములవాడ మున్సిపల్ పరిధిలో ప్రిసైడింగ్ అధికారులను 70 మందిని, సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలలో కలిపి ఏపీఓలు మొత్తం 210 మంది, రెండు మున్సిపాలిటీల్లో ఓపీఓలు మొత్తం 630 మందిని నియామకం చేశామని వెల్లడించారు.ఓటరు జాబితాలో పేరు ఉండి ఓటరు గుర్తింపు కార్డు లేకున్నా..ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఓటరు జాబితాలో పేరుండి .. ఓటరు గుర్తింపు కార్డు కాకుండా ఈ కింద చూపిన ప్రత్యామ్నాయ ఫొటో ఐడీలలో దేనినైనా ఒకటి పోలింగ్ సిబ్బందికి చూపి తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని వెల్లడించారు. ఆధార్, ఉపాధి హామీ జాబ్ కార్డు, బ్యాంకు,



తపాలా కార్యాలయం జారీ చేసిన ఫొటోతో కూడిన పాస్ బుక్, కేంద్ర కార్మికశాఖ జారీ చేసిన ఆరోగ్య బీమా స్మార్ట్ కార్డు లేదా ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్,పాన్ కార్డు,నేషనల్ పాపులేషన్ రిజిస్టర్ కింద రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సెస్ కమిషనర్ ఇండియా ఆర్ జిఐ జారీ చేసిన స్మార్ట్ కార్డు, భారతీయ పాస్ పోర్ట్, ఫొటోతో కూడిన పెన్షన్ పత్రాలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, పీఎస్ యూలు, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు జారీ చేసిన ఉద్యోగ గుర్తింపు కార్డులు, ఎంపీలు,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు జారీ చేసిన అధికారిక గుర్తింపు కార్డులు,కేంద్ర సామాజిక న్యాయ సాధికారత మంత్రిత్వ శాఖ జారీ చేసిన యూనిక్ డిజేబుల్ గుర్తింపు కార్డు (యూడీఐడీ)లు కలిగి ఉండాలని వివరించారు. ఈ పరిశీలనలో జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్ డి లు వెంకటేశ్వర్లు, రాధా బాయి, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, తహసీల్దార్లు మహేష్ కుమార్, జయంత్ కుమార్, అధికారులు జగన్ మోహన్ రెడ్డి, శ్రీనివాసాచారి, భారతి, అన్సార్, మీర్జా ఫసహత్ అలీ బేగ్, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు పోలీస్ సిబ్బందితో పటిష్ట భద్రత

**పోలింగ్ పూర్తి అయ్యేవరకు అధికారులు,సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి**

**స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలి**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే**

**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల,వేములవాడ మున్సిపల్ పరిధిలో బుధవారం జరిగే ఎన్నికల నేపథ్యంలో ప్రజలు స్వేచ్ఛయుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకునేలా,ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా 800 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే తెలిపారు.సిరిసిల్ల,వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లలో ఎన్నికల విధులు నిర్వహించే పోలీస్ అధికారులకు,సిబ్బందికి ఎన్నికల విధుల పై మంగళవారం జిల్లా ఎస్పీ దిశ నిర్దేశం చేశారు.ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా మున్సిపల్ ఎన్నికలు నిర్వహించేందుకు సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల పరిధిలో రూట్ మొబైల్స్,17 జోనల్ టీమ్స్,6 ఇన్స్పెక్టర్ స్థాయి అధికారితో,రిసర్వ్ టీమ్స్ 4 ,స్ట్రయికింగ్ ఫోర్స్ 2,స్పెషల్ స్ట్రయికింగ్ ఫోర్స్ 2,ఏర్పాటు చేసి మొత్తం 800 మంది పోలీస్ సిబ్బందిని వినియోగిస్తున్నామన్నారుపోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ఎట్టి పరిస్థితుల్లోనూ పోలింగ్ కేంద్రాలను వదిలి వెళ్లరాదని,రూట్ మొబైల్ అధికారులు తమకు కేటాయించిన రూట్లలో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని,పోలింగ్ కేంద్రాల వద్ద,రూట్లలో ఎన్నికల ప్రశాంత వాతావరణానికి భంగం కలిగించే చిన్న సంఘటన ఎదురైన వెంటనే సంబంధిత ఉన్నతాధికారులకు సమాచారం అందించాలన్నారు.పోలింగ్ కేంద్రాల్లోకి సెల్ ఫోన్ లు, మందుగుండు సామగ్రి, ఇంక్ బాటిళ్లు, వాటర్ బాటిళ్లు తీసుకువెళ్లడం నిషేధమని, పోలింగ్ బూత్‌లో సెల్ఫీలు దిగడంపై పూర్తిగా నిషేధం ఉంటుందని తెలిపారు.ఎన్నికలు జరిగే మున్సిపాలిటీలలో 144 సెక్షన్) అమలులో ఉంటుందని,ఎన్నికల నియమావళి అమల్లో ఉన్నందున ఆంక్షలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని,ఎన్నికల నియమాలను అతిక్రమిస్తే చట్టపరమైన తీసుకుంటాని తెలిపారు.ప్రజాస్వామ్య ప్రక్రియ సజావుగా సాగాలంటే నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరికీ బాధ్యత అన్నారు.ఈ కార్యక్రమంలో వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి, జిల్లాఅదనపు ఎస్పీ చంద్రయ్య, సిరిసిల్లడిఎస్పీ నాగేంద్రచారి, సి ఐ లు, ఆర్ఐ లు,ఎస్ఐ లు , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.







# వార్డు అభివృద్ధి జరగాలంటే ఆశీర్వదించి ఓటెయ్యండి

**13వ వార్డు టిఆర్ఎస్ అభ్యర్థి శివశేఖర్**

**వాస్తవం : అందోల్**

అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని 13వ వార్డు అభ్యర్థిగా నన్ను ఆశీర్వదించి గెలిపించాలని అందోల్ జోగిపేట మున్సిపల్ 13వ వార్డు టిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి పట్లూరి శివశంకర్ అన్నారు.ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ వాడునుఅన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని చిన్నప్పటినుండి అదే వార్డులో ఉంటున్నందున ఆ వార్డు సమస్యలుతనకుఅవగాహన ఉందని ఆయన పేర్కొన్నారు.వాడును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఆయన తెలిపారు. ముఖ్యంగా వార్డులో వేసవిలో నీటి సమస్య రాకుండా అవసరమైన చోట బోర్లు వేయిస్తానని తెలిపారు.అలాగే ఇంటర్నల్ రోడ్లన్నీ పాడైపోయాయని గెలవగానే వాటి స్థానంలో కొత్త రోడ్లు వేయిస్తామని పేర్కొన్నారు. అలాగే రాజేశ్వర మందిరం నుండి క్లాక్ టవ ర్ వరకు సిసి రోడ్లు వేయిస్తామని తెలిపారు.అలాగే వార్డులో పేరుకుపోయిన సమస్యలను సత్వర పరిష్కా రానికి కృషి చేస్తారని తెలిపారు.ముఖ్యంగా మురికి కాలువలు,ఐ



మాస్ లైట్లు,తాగునీటి సరఫరాలాంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు.ఇంకా వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి 20 వార్డులలో ఆదర్శ వాడుగా తీర్చిదిద్దామన్నారు.

## ఘనంగా పీఆర్టీయూ టిఎస్ ఆవిర్భావ వేడుకలు



**వాస్తవం : ముప్కాల్**

ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ రాష్ట్రం యొక్క ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం రోజు యూనియన్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొత్తపల్లి శ్రీనివాస్, కొండ్రు నవీన్ ఆధ్వర్యంలో ముప్కాల్ మండల కేంద్రములోని ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘ వ్యవస్థాపకులైన సామల యాదగిరి సేవలను కొనియాడరు. పీఆర్టీయూ ప్రస్థానంలో ఉపాధ్యాయులకు ఎన్నో జీవోలు ఇప్పించిన ఘనత ఇట్టి ఉపాధ్యాయ సంఘానికి ఉందన్నారు. అటువంటి సంఘ ప్రతిష్టతకు ప్రతి ప్రాథమిక సభ్యుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గుండోజి నరేందర్, తాడూరి లక్ష్మణ్, ఎస్జి శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రామకృష్ణ, మల్లేష్, మండల అసోసియేట్ అధ్యక్షులు జె.రవికుమార్, కార్యదర్శి జి.రాజేశ్వర్, ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు..

### అత్యవసర శాస్త్ర చికిత్సను


# విజయవంతం చేసిన ప్రభుత్వ వైద్యులు

**వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ**

సుల్తానాబాద్ మండలానికి చెందిన 50 సంవత్సరాల ఒక మహిళ తీవ్రమైన కడుపు నొప్పి తో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి రావడం జరిగింది.గైనకాలజిస్ట్ డాక్టర్ అనసూయ సదరు పేషెంట్ కు పరీక్షలు జరపగా గర్భాశయ ముఖ ద్వారశీ వద్ద గడ్డ ఏర్పడిశీదని తెలిసినది. వెంటనే ఆ మహిళకు అత్యవసర శస్త్ర చికిత్స చేసి ఆ గడ్డను తీసివేయడం జరిగింది.ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న వైద్య బృందం డాక్టర్ అనసూయ,డాక్టర్ రవళిక, డాక్టర్ స్వాతి.అదేవిధంగా ఓదేల మండలానికి చెందిన 37,41 సంవత్సరాల ఇద్దరు మహిళలు కుడివైపు కడుపునొప్పితో బాధపడుతూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేసుకోగా గాల్ బ్లాడర్ నెక్ లో స్టోన్ ఉంది అని కనుక్కోవడం జరిగింది.ఈ ఇద్దరు మహిళలకు వైద్యులు అన్ని రకాల పరీక్షలు చేసి అధునాతన పద్ధతిలో డాక్టర్ అమర సింహ్ రెడ్డి,లాప్రోస్కోప్ సర్జన్ తో లాప్రోస్కోపిక్ కొలాసిస్టెక్టమీ ఆపరేషన్ ను విజయవంతంగా నిర్వహించడం జరిగింది.ఇట్టి సర్జరీ లో పాల్గొన్న వైద్యుల బృందం డాక్టర్ అమర సింహ్ రెడ్డి,లాప్రోస్కోప్ సర్జన్, జనరల్ సర్జన్ లు డాక్టర్ సాయి ప్రసాద్,డాక్టర్ రాము,డాక్టర్



రామమం,డాక్టర్ భవాని, డాక్టర్ స్వాతి. ఈ మూడు సర్జరీలు చేసిన వైద్య బృందాలను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.అదేవిధంగా ప్రజలందరూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న నవజాత శిశు కేంద్రం సేవలు,2 డి ఎకో సేవలు, ఆధునిక పరిజ్ఞానంతో కూడిన లాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్సలు,యూరాలజీ సేవలు,రూట్ కెనాల్ సేవలను ఉపయోగించుకోవాలని,ఈ సేవల లో ఏవైనా ఇబ్బందులు ఎదురైనచో నేరుగా సూపరింటెండెంట్‌ని కలవచ్చు అని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు.



# భారత్ -అమెరికా మధ్య అసమాన వాణిజ్య ఒప్పందాన్ని వెంటనే రద్దు చేయాలి

**సి.పి.ఐ. ( ఎం-ఎల్ )మాస్ లైన్ తుంగతుర్తి**

**డివిజన్ కార్యదర్శి పేర్ల నాగయ్య**

**వాస్తవం : తిరుమలగిరి**

భారత్ అమెరికా దేశాల మధ్య జరిగిన అసంబద్ధ ఒడంబడికను వెంటనే రద్దు చేయాలని సి.పి.ఐ (ఎం-ఎల్ )మాస్ లైన్ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి పేర్ల నాగయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. భారత్ అమెరికాల మధ్య జరిగిన ఒప్పందాన్ని నిరసిస్తూ మంగళవారం తిరుమలగిరి మండల కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో నల్లజెండాలతో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా కామ్రేడ్ పేర్ల నాగయ్య మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ట్రంపు ఆంక్షలకు లొంగి భారత్ అమెరికాల మధ్య అసంబద్ధ వడంబడికపై సంతకం చేశారని, ఇట్టి ఒడంబడికను వెంటనే రద్దు చేసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ ఒప్పందం మీద సంతకం చేయడం అంటే, భారతదేశ సార్వభౌమాధికారాన్ని అమెరికాకు తాకట్టు పెట్టడమే అన్నారు. ఈ ఒప్పందాల వల్ల భారత ప్రజలకు, భారత రైతాంగానికి, పాడి పరిశ్రమకు, బీమా సంస్థలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు.ఈ ఒప్పందం ప్ర



కారం భారతదేశం తన సరుకులను అమెరికాలో50 శాతం శుంకాలతో అమ్ముకోవలసి వస్తుందని,అమెరికా మాత్రం తన వస్తువులను సున్నా శాతం సుంకంతో వ్యాపారం చేసుకుంటుందని, ఈ విధానం వలన భారత మార్కెట్‌ను అమెరికా వస్తువులతో నింపే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. భారతదేశంలోని చిరు వ్యాపారులు,రైతులు విపరీతమైన నష్టాలను చవిచూడవలసి వస్తుందని ఆయన పేర్కొన్నారు. భీమా రంగంలో ప్రైవేటు వాళ్లకు 100% అనుమతించడం అంటే సామాన్యుడి జీవిత భద్రతను గాలికి వదిలేయటమేనని హెచ్చరించారు.అందుకే భారత అమెరికాల మధ్య జరిగిన అసమాన అసంబద్ధ వడంబడికను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఈ ఒప్పందాలు రద్దయేంతవరకు పార్టీ ఆధ్వర్యంలో అన్ని రకాల ప్రజాసంఘాలను ఐక్యం చేసుకొని పోరాటాలు కొనసాగిస్తామని ఆయన తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ (ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా )తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి పరిపాటి ఏకవరెడ్డి, ఉపాధ్యక్షులు గోపు సుధాకర్ రెడ్డి, పార్టీ, ప్రజాసంఘాల నాయకులు జక్కుల గట్టయ్య, ధారావత్ బిక్షం, చింతకాయల లక్ష్మయ్య, గోనెల అశోక్, గోనెల నరేష్, ఎస్ కే భాషా, పాల బిందెల నాగరాజు, గజ్జి లక్ష్మయ్య,నరాల శ్రీను,ఎండి ఇస్మాయిల్ పాల్గొన్నారు.

# వనంలోంచి జనాల మధ్యకు వానరులు

**గ్రామంలో కోతులు తాకిడికి సతమతం అవుతున్న ప్రజలు**

**హత్నూర : వాస్తవం**

ఒకప్పుడు అడవుల్లో మాత్రమే కనిపించే వానరులు ఇప్పుడు గ్రామాల్లోకి ప్రవేశించి ప్రజల జీవితాలను అంతాలకుతలం చేస్తున్నాయి. ముసలి ముడుగు కాసాల దౌల్తాబాద్ రెడ్డి ఖానాపూర్ హత్నూర దేవులపల్లి తదితర గ్రామాలలో ఈ సమస్య తీవ్ర రూపం ధరించింది. కూరగాయలు పండ్ల మొక్కలతో పాటు మనుషులపైన దాడులు చేస్తున్న వానరులకు ప్రభుత్వం చర్యలు శూన్యంగా మారాయి.ఏళ్లుగా ఈ సమస్యలకు పరిష్కారం లేకపోవడంతో గ్రామస్తులు అసహనానికి గురవుతున్నారు. గ్రామాలలో ఉదయం లేచి మొదటి పని వానరులను తరిమి కొట్టడం మా ఇంట్లో పండ్ల మొక్కలు పెంచుకోలేం కూరగాయలు కూడా ఇక లేవు వీటికి భగవంతుడు ఎరుగు! అంటూ ముసలి మడుగు గ్రామస్తుడు అచ్చిని అంజయ్య సత్తయ్య గంగయ్య మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. పెంచుకొని కోళ్లు రాత్రి వానరాల బందిగా మారుతున్నాయి. కాసాల గ్రామంలో పండ్ల వ్యవసాయం చేసే రైతులు ఇప్పుడు మొక్కలు పెట్టడం లేదని బాధతో చెప్పారు. ఈ సమస్య గ్రామీణ ఆర్థిక వ్యవస్థను కూడా ప్రభావితం చేస్తుంది. పండ్ల కూరగాయలు పెంచి జీవనోపాధి చేసుకునే పేదలకు ఇది తీవ్ర నష్టం కాసాల రెడ్డి ఖానాపూర్ దౌల్తాబాద్ హత్నూర వడ్డేపల్లి దేవులపల్లి గ్రామాల్లో రోజు వానరులు ఇళ్ల లోకి చేరి ఆహారం దోచుకుంటున్నాయి పిల్లలు బయటకు వెళ్లకుండా ఇంట్లోనే ఉంచుతున్నాం అంటూ స్థానిక మహిళలు భయపడుతున్నారు. ఇటీవల కాసాల గ్రామంలో నలుగురికి తీవ్ర గాయాలు చేశాయి.ఇద్దరు ఐదేళ్ల చిన్నారి మీద వానరులు దాడి చేశాయి.చిన్న పెద్ద తేడా లేకుండా వాళ్లపై ఎగబడటం కొట్టడం.. మా చిన్న పిల్లలు భయంతో ఇంట్లోనే తాగుతున్నారు. అంటూ గ్రామస్తులు భయంతో చెబుతున్నారు.ముఖ్యంగా మహిళలు చిన్నారులపై నే దాడులు ఎక్కువగా ప్రాణాలు పోయేవరకు చూడకండి ఇప్పటికైనా చర్యలు తీసుకోండి అంటూ ఆయా గ్రామాల ప్రజల అధికారులకు విన్నపం చేస్తున్నారు. ఎన్నిసార్లు మొరపెట్టిన అటవీ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు ఈ సమస్యకు మూల కారణాలు అడవులు తగ్గిపోవడం అటవీ పర్యవేక్షణ లోపం మెదక్ జిల్లా నర్సాపూర్ అడవులు  తగ్గుతున్నాయి. అక్రమ చెక్క కోత భూములు మార్పిడి కారణంగా వానరులు ఆహారం కోసం గ్రామాల వైపు మళ్లాయి అటవీ శాఖ పెట్రోలింగ్ లేదు. వానరాలను అదుపు చేస్తే ప్రణాళిక ఏమి లేదు



అంటూ స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇలాంటి సమస్యలు తెలంగాణలోని ఇతర ప్రాంతాల్లో కూడా ఉన్నాయి. కానీ హత్నూర మండల ప్రాంతాల్లో తీవ్రత ఎక్కువ ప్రభుత్వాలు మారుతున్న పాలకులు మారుతున్నా ఇప్పటికైనా వివిధ గ్రామాల్లో సర్పంచులు చొరవ తీసుకొని  వానరాలను పట్టి అడవుల్లోకి తీసుకువెళ్లాలి లేదా డ్రైవర్లు నియమించండి అని స్థానికులు తెలిపారు. అయినా ఇప్పటివరకు అధికారుల నుంచి స్పందన లేదు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కోతుల నుంచి  సమస్యలు తీర్చాలంటూ ప్రజలు కోరుకుంటున్నారు.

---

## బస్టాండులో బస్సు ఆపాలని ఆర్టీసీ

# ఆర్మూర్ డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేత

**వాస్తవం :  ముప్కాల్**

బస్టాండులో ఆర్టీసీ బస్సులు గతంలో మాదిరి యధావిధిగా ఆపాలని మంగళవారం రోజు ఆర్మూర్ ఆర్టీసీ డిపో మేనేజర్ కు ముప్కాల్ గ్రామాభివృద్ధి కమిటీ పెద్దలు వినతిపత్రం సమర్పించారు. అనంతరం గ్రామ పెద్దలు మాట్లాడుతూ ముప్కాల్ మండల కేంద్రంలో గత కొంతకాలంగా బైపాస్ వద్ద బిడ్జి పనులు కొనసాగుతుండగా ఆర్టీసీ బస్సులతో పాటు ఇతర వాహనాలను సైతం గాంధీ నుండి ప్రయాణ మళ్లింపులు చేపట్టడం జరిగింది. ఈ మధ్య కొన్ని రోజులుగా బిడ్జి వద్ద ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు వీలుగా ఒకవైపు రవాణాను పునరుద్ధరణ చేశారు.కానీ ఈ క్రమంలో ఆర్టీసీ బస్సులు గాంధీ వద్ద అలవాటై గతంలో ఉన్న మాదిరిగా బస్టాండులో బస్సులు ఆపకుండా వెళ్తుండడంతో



ఇట్టి విషయాన్ని ఆర్టీసీ డిపో మేనేజర్‌కు తెలిసేలా విన్నవించడం జరిగిందని అన్నారు. అందుకు డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు గడ్డం సంతోష్, ముస్కు నర్సయ్య,చిన్న బాల్ రాజ్,కుమ్మరి భూమన్న, కమ్మరి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు..

---

**భూ సమస్యల పరిష్కారానికి**

## తహసిల్దార్‌కి వినతి పత్రం



**వాస్తవం : మనోహరాబాద్**

భూ బాధితుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని తహసిల్దార్‌కి వినతి పత్రం అందజేసిన సర్పంచ్ రాజనర్సింహ.మనోహరాబాద్ మండలంలోని ముప్పిరెడ్డిపల్లి పారిశ్రామికవాడ అభివృద్ధి కొరకు భూములను ఇచ్చిన రైతులకు తక్షణమే పరిహారం అందేలా కృషి చేయాలని ముప్పిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ రాజనర్సింహ నూతన పాలకవర్గ సభ్యులతో కలిసి మంగళవారం తహసిల్దార్ ఆంజనేయులును కలిసి భూ బాధితుల సమస్యలను వివరించి త్వరగా పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు.దానికి తహసిల్దార్ స్థానికులంగా స్పందించారు.అనంతరం పాలకవర్గ సభ్యులంతా కలిసి తహసిల్దార్ ఆంజనేయులును శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు సాధు సత్యనారాయణ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

---

# ఘనంగా పీఆర్టీయూ టిఎస్ ఆవిర్భావ వేడుకలు



**వాస్తవం:ముప్కాల్**


ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ రాష్ట్రం యొక్క ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం రోజు యూనియన్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొత్తపల్లి శ్రీనివాస్,కొంద్రు నవీన్ ఆధ్వర్యంలో ముప్కాల్ మండల కేంద్రములోని ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘ వ్యవస్థాపకులైన సామల యాదగిరి సేవలను కొనియాడరు. పీఆర్టీయూ ప్రస్థానంలో ఉపాధ్యాయులకు ఎన్నో జీవోలు ఇప్పించిన ఘనత ఇట్టి ఉపాధ్యాయ సంఘానికి ఉందన్నారు. అటువంటి సంఘ ప్రతిష్టతకు ప్రతి ప్రాథమిక సభ్యుడు కృషి చేయాలని పిలుపునించారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గుండోజి నరేందర్,తాడూరి లక్ష్మణ్,ఎస్జి శ్రీనివాస్,రాష్ట్ర ఉపాధ్యక్షులు రామకృష్ణ,మల్లేష్,మండల అసోసియేట్ అధ్యక్షులు జె.రవికుమార్, కార్యదర్శి జి.రాజేశ్వర్,ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.



# ఇర్విన్‌లో ప్రభుత్వ భూమిపై రియలటర్ల కన్ను

**ప్రైవేటు భూమి అమ్మేటందుకు రజకులు నడిచే బాటను**
**నకిలీ పత్రాలు సృష్టించి వాగును కబ్జా చేసిన**
**రియల్ ఎస్టేట్ వ్యాపారులు**





**వాస్తవం : మాడుగుల**

రంగారెడ్డి జిల్లా మాడుగుల మండలం హైదరాబాద్ నగరానికి దగ్గరలో ఉన్న పెద్ద గ్రామ పంచాయతీ ట్రిబుల్ ఆర్ కు రెండు కిలోమీటర్ల దూరంలో ఉండబోతుంది అదే అదునుగా చూసుకున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు 17 సర్వేనెంబర్ లో వున్నా భూమి అమ్మకానికి పెట్టి అట్టి భూమికి బాటలు లేకపోవడంతో పక్కనే ఉన్న బఫర్ జోన్ లో ఉన్న వాగుని కబ్జా చేసి కడిలు నాటి ఐదు లక్షల రూపాయలకు ఒప్పందం చేసుకొని దౌర్జన్యం చేస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారం నాటిన పొలానికి ఎలాంటి పట్టా లేకపోవడంతో గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గతంలో 20 సంవత్సరాలు రజకులు నడిచిన బాటను కబ్జా చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారులు జులుం చేస్తున్నారని రజకులు తమ జీవనాధారం తమ బాటను రియల్ ఎస్టేట్ వ్యాపారాలు అమ్ముకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు దీనిపై సంబంధిత అధికారులు ఆర్డీఓ ఎమ్మార్వో కలెక్టర్ గారు స్పందించి తక్షణమే చర్య తీసుకోవాలని గ్రామ ప్రజలు వాపోతున్నారు.

# తెలంగాణ కేంద్ర,రాష్ట్ర కార్మిక సంఘాల పిలుపు



**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**

ఈనెల 12న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేద్దాం అనే కరపత్రికను సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎల్లారెడ్డి మంగళవారం గొల్లపల్లి వద్ద కార్మికులతో కలిసి ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని,విద్యుత్ సవరణ చట్టం 2025,విబి జీ- రాం జీ చట్టం, విత్తన సవరణ బిల్లు,ఎల్ఐసిలో 100% విదేశీ పెట్టుబడులను అనుమతించడం లాంటి ప్రమాదకర నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు 2026 ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో తెలంగాణ రాష్ట్ర కార్మిక వర్గం మొత్తం పాల్గొని జయప్రదం చేయాలని కేంద్ర రాష్ట్ర ఉద్యోగ కార్మిక సంఘాల తెలంగాణ రాష్ట్ర కమిటీలు సంయుక్తంగా నిర్ణయించినందున కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాల ఫెడరేషన్లు అసోసియేషన్ల ఆధ్వర్యంలో తలపెట్టిన ఈ కార్యక్రమ కరపత్రాన్ని ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామంలో స్థానిక కార్మికులతో కలిసి ఆవిష్కరించుకోవడం జరిగిందని. ఈ సమ్మెకు పెద్ద ఎత్తున తరలిరావాలని,సమ్మెకుప్రజలు సహకరించాలని కోరారు. మండల అధ్యక్షులు గొర్రె మల్లేశం,ఉపాధ్యక్షులు పిట్ల ఎల్లయ్య,పార్టీ సాగర్,నారాయణపురం నర్సయ్య,బండి రాజన్,పిట్ల బాలయ్య పాల్గొన్నారు.

### మియాపూర్ డివిజన్ జిహెచ్ఎంసి

# కార్పొరేటర్‌గా పదవీకాలం పూర్తి

**వాస్తవం : శేర్లింగంపల్లి**



మియాపూర్ డివిజన్ జిహెచ్ఎంసి గౌరవ కార్పొరేటర్‌గా శ్రీ ఉప్పలపాటి శ్రీకాంత్ పదవీకాలం ఈరోజుతో ముగిసింది. ఈ సందర్భంగా మియాపూర్ కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. తన పదవీకాలం మొత్తం ప్రజల పక్షాన నిలబడి ప్రతి సమస్యపై నిబద్ధతతో పోరాడానని వారు తెలిపారు.ప్రజాసేవ తనకు కేవలం బాధ్యత మాత్రమే కాకుండా ఒక గౌరవమైన అవకాశమని పేర్కొన్నారు. గౌరవ ఎమ్మెల్యే శ్రీ ఆరెకపూడి గాంధీ నిరంతర సహకారంతో మియాపూర్ డివిజన్‌లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పౌర సమస్యలను విజయవంతంగా పరిష్కరించగలిగామని,అయితే మియాపూర్ డివిజన్ లో ఇంకా కొన్ని అభివృద్ధి పనులు మిగిలి ఉన్నాయని, వాటి పట్ల తమకు పూర్తి అవగాహన ఉందని తెలిపారు. పదవి లేకపోయినా ప్రజల పట్ల తన అంకితభావం, సేవా సంకల్పం ఎప్పటికీ కొనసాగుతాయని భరోసా ఇచ్చారు.ప్రజాసేవ అనేది పదవితో ముగిసేది కాదని,అది జీవితాంతం కొనసాగాల్సిన బాధ్యత అని పేర్కొంటూ, భవిష్యత్తులో ఎదురయ్యే ప్రతి సవాలును కొత్త బాధ్యతగా స్వీకరిస్తూ ప్రజల సంక్షేమం కోసం ఎప్పటికీ నిలబడతానని స్పష్టం చేశారు. నా పదవి కాలంలో సహకరించిన మియాపూర్ ప్రజలకు మరియు నా అభిమాన కార్యకర్తలకు ఎల్లప్పుడూ మీ సేవలో ఉంటానని కృతజ్ఞతలు తెలిపారు.

### మహాశివరాత్రి జాతరకు

# ముఖ్యమంత్రికి ఆహ్వానం



**వాస్తవం : వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించే మహాశివరాత్రి జాతర మహోత్సవానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంగళవారం ధర్మ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్, వేములవాడ రాజన్న ఆలయ ముఖ్య కార్యాచరణ అధికారి ఎల్ రమాదేవి రమాదేవి, ఆలయ అర్చకులు కలిసి ఆహ్వానించారు. ఈనెల వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 14, 15,16 తేదీల్లో మూడు రోజులపాటు నిర్వహించే జాతర మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేసి విజయవంతం చేయాలని సూచించారు.

### అంబులెన్స్‌ను పరిశీలించిన

# జిల్లా ఇంచార్జి కలెక్టర్



**వాస్తవం :**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 108 అత్యవసర అంబులెన్స్ బేసిక్ లైఫ్ సపోర్ట్ నుంచి పలు పరికరాలతో అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్ గా తీర్చిదిద్దగా.. రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మంగళవారం పరిశీలించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోఆ వాహనంలోని ట్రాన్స్ పోర్ట్ వెంటిలేటర్ విత్ డీఫిబ్రిలేటర్,మానిటర్ తదితర అత్యవసర సమయంలో ఉపయోగించే పరికరాల పనితీరును జిల్లా ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. అత్యవసర సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలానికి తొందరగా చేరుకోని క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రులకు చేర్చాలని సిబ్బంది కి తెలియజేశారు. అనంతరం వాహనంలోని రికార్డులను పరిశీలించి ఇబ్బంది యొక్క పని తీరును ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఉ రజిత,ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ నయీమ్ జహ, 108 ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్, సిరిసిల్ల జిల్లా మేనేజర్ అరుణ్ కుమార్, సిబ్బంది పెద్ది శ్రీనివాస్, వడ్నాల అనిల్ కుమార్, పోచంపల్లి పర్శరాములు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీలో అక్రమాలు జరిగితే సహించేది లేదు

## రూ. 58 వేల రికవరికి ఆదేశాలు

## మరో 49వేలు వివిధ పనులకు ఫైన్

## జిల్లా అడిషనల్ పీడీ శ్రీనివాస్ గౌడ్

వాస్తవం : దౌల్తాబాద్

ఉపాధి హామీ పథకంలో అక్రమాలు జరిగితే సహించే ప్రసక్తే లేదని జిల్లా అడిషనల్ పీడీ శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలంలో జరిగిన ఉపాధి హామీ పనుల సామాజిక తనిఖీ ప్రత్యేక సమావేశం మంగళవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద 4వ విడత నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో 230 పనులు చేపట్టగా. అందులో మూడు కోట్ల 95 వేల రూపాయలు చెల్లించారు. మండలంలోని 19 గ్రామ పంచాయతీ పరిధిలో చేపట్టిన పనులు వివరాలను ప్రజాదర్బార్లో గ్రామపంచాయతీ వారిగా వివరాలను వెల్లడించారు. చాలా గ్రామాల్లో ఉపాధి హామీ పనుల వివరాలు అందుబాటులో ఉంచడంలో సిబ్బంది నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపించింది. కొన్ని గ్రామాల్లో ఎంబీ రికార్డు లేకుండానే బిల్లులు చెల్లించారని. పనులు చేయకుండా చేసినట్లు రికార్డులో కూలీల పేర్లు నమోదు చేశారని సామాజిక తనిఖీలో వెలుగులోకి వచ్చాయి. గ్రామాల్లో జాబ్ కార్డులు అప్డేట్ లేకపోవడంతో పాటు రికార్డులు అస్తవ్యస్తంగా ఉండడం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్లు ఇష్టారాజ్యంగా విధులు నిర్వహించి పనులు మొక్కుబడిగా చేపట్టి చేతులు దులుపుకోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. పలు గ్రామా



ల్లో ఉపాధి సిబ్బంది.పంచాయతీ సెక్రెటరీ ఇష్టారాజ్యంగా వ్యవరించడం పట్ల మంతూర్ సర్పంచ్ పర్వేజ్ అహ్మద్ మండిపడ్డారు. అన్ని గ్రామాల్లో ఉపాధి రికార్డులు సరిగా లేకపోవడం సామాజిక తనిఖీ బృందం బయట పెట్టింది.అనంతరం అడిషనల్ పీడీ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండి కూలీలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని.ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే వేటు తప్పదన్నారు.రికార్డులు. జాబ్ కార్డు ఎప్పటికప్పుడు చూసుకోవాలని సూచించారు. ఇప్పటికైనా సిబ్బంది పనితీరు మార్చుకోవాలని లేని పక్షంలో శాఖా పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సతీష్. అంబుజుమాడ్ ఖాజా అరీఫ్ అల్లి. క్యూ సి ఓ సంతోష్ రెడ్డి.విజిలెన్స్ మేనేజర్ గణేష్.స్టేట్ ప్రోగ్రాం మేనేజర్ అంజా గౌడ్. స్టేట్ రిసోర్స్ పర్సన్ అశోక్. ఎంపీడీవో శ్రీనివాస్. పీఆర్ ఏఈ రామ్ కుమార్. ఏపీఓ జనార్దన్. ఎంపీఓ శివకుమార్. సర్పంచులు రేకుల నరసింహారెడ్డి. పర్వేజ్ అహ్మద్. మాసంపల్లి రాజు. సోమని నిర్మాల. ఉశిగారి స్వామి. చిందం శశికాంత్. వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు. ఫీల్డ్ అసిస్టెంట్లు. అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫంక్షనల్ హాల్ పనులను ఆపేయాలి

తెలంగాణ దేవాదాయశాఖ అధికారులు



వాస్తవం : మాడుగుల

మాడుగుల మండల పరిధిలోని గ్రామపంచాయతీలో సర్వేనెంబర్ 11 లోని చెన్నకేశవ స్వామి ఆంజనేయ స్వామి శివుని దేవాలయాలకు సంబంధించిన భూమిలో అల్లంపల్లి రమేష్ కన్ స్ట్రక్షన్ చేస్తున్నాడని అక్రమంగా దేవాదాయ భూములను అక్రమించి కడుతున్నాడు అన్న పలు పేపర్లో వచ్చిన శీర్షికలను సంబంధించిన అధికారులు స్పందించి సరైన పత్రాలు లేకపోవడంతో పనులను ఆపివేయాలని భూములను అక్రమంగా ఎవరు ఆక్రమించిన తగిన చర్యలు ఉంటాయని ప్రభుత్వ ఉత్తర్వులు వచ్చే వరకు ఎలాంటి పనులు చేపట్టవద్దని చెప్పడం జరిగింది ఇట్టి పనులు ఎవ్వరు చేసిన చర్యలు తప్పవని గ్రామ ప్రజలు దేవదాశాకలకు పత్రిక విలేకరులకు ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీశైలం. మాడుగుల ఆర్ఐ దేవాదాయ శాఖ అధికారులు ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

### యాసంగి పంట వివరాలు తప్పనిసరిగా

# నమోదు చేసుకోవాలి

ఏఈఓ సంతోష్ కుమార్

వాస్తవం : దౌల్తాబాద్



యాసంగి సాగు చేసిన రైతులు తమ పంట వివరాలను తప్పనిసరిగా సంబంధిత వ్యవసాయ విస్తరణ అధి కారి వద్ద నమోదు చేయించుకోవాలని ఏఈఓ సంతో ష్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పంట విస్తీర్ణం, పంట రకం, సాగు చేసిన తేదీ వంటి వివరాలు నమోదు చేయించుకున్న రైతులకే ప్ర భుత్వ మద్దతు ధరలకు (మీఠా) పండించిన పంటను విక్రయించుకునే అవకాశం ఉంటుందని స్పష్టం చేశా రు.అలాగే,ప్రభుత్వం అమలు చేస్తున్న ఇతర వ్యవసా య సంక్షేమ పథకాల లబ్ధి కూడా ఈ నమోదు ప్రక్రి య ద్వారానే అందుతుందని పేర్కొన్నారు. ఇప్పటివర కు నమోదు చేయించుకోని రైతులు వెంటనే తమ గ్రా మ వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి వివరా లు నమోదు చేయించుకోవాలని సూచించారు.

### మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా,ప్రజల్లో అభద్రతా భావాన్ని తొలిగించి

# ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకే పోలీసు ఫ్లాగ్ మార్చ్

సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో డిఎస్పీ సత్యయ్య గౌడ్ ఆధ్వర్యంలో పోలీసు ఫ్లాగ్ మార్చ్

అదనపు ఎస్పీ రఘునందన్ రావ్

సంగారెడ్డి : వాస్తవం

సంగారెడ్డి జిల్లా అదనపు ఎస్పీ రఘునందన్ రావ్ మాట్లాడుతూ..జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ ఆదేశానుసారం మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని, ప్రజలు ఎలాంటి భయాందోళనలకు లోనుకాకుండా, శాంతియుత వాతావరణంలో స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవడమే లక్ష్యంగా సంగారెడ్డి మున్సిపాలిటీ పరిదిలో గల సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలున్న ప్రాంతాలలో జిల్లా పోలీసు, క్విక్ రియాక్షన్ టీమ్ల సహాయంతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ ఫ్లాగ్ మార్చ్ ముఖ్య ఉద్దేశం ప్రజలలో ధైర్యాన్ని నింపి, చట్టాన్ని ఉల్లంఘించాలని చూసే అసాంఘిక శక్తులకు,రౌడీషీటర్లకు బలమైన హెచ్చరిక పంపడ



మేనని అన్నారు.ఎన్నికల ప్రవర్తన నియమావళిని కఠినంగా అమలు చేయడం జరుగుతుందని, నిబంధనలు ఉల్లంఘించినట్లయితే సంబంధిత వ్యక్తులు చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.శాంతియుత, న్యాయసమ్మత ఎన్నికల నిర్వహణకు ప్రజలు, రాజకీయ పార్టీలు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించవలసిందిగా సూచించారు. ఈ ఫ్లాగ్ మార్చ్ లో సంగారెడ్డి డిఎస్పీ సత్యయ్య గౌడ్, టౌన్ ఇన్స్పెక్టర్ రామునాయుడు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ రెడ్డి, రూరల్ ఇన్స్పెక్టర్ క్రాంతి, ఎస్ఐ మధుసూదన్ రెడ్డి, మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆన్లైన్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

"కోఆపరేటివ్ బ్యాంక్ ఆధ్వర్యంలో రైతులకు రుణాలపై అవగాహన"

వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ

పెద్దపల్లి మండలం రాగినేడు గ్రామంలో నేటి డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాలు,ఆన్లైన్ మోసాల పట్ల ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని రాగినేడు గ్రామ సర్పంచ్ సోమకుమార్ పిలుపునిచ్చారు.మంగళవారం రాగినేడు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పెద్దపల్లి కోఆపరేటివ్ బ్యాంక్,ఆర్.బి.ఐ (ఆర్బిఐ) సంయుక్త ఆధ్వర్యంలో ప్రజలకు, రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సర్పంచ్ సోమకుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బ్యాంకింగ్ సేవలపై అవగాహన కల్పించారు.

**బ్యాంక్ మేనేజర్ సూచనలు**

ఈ కార్యక్రమంలో పాల్గొన్న బ్యాంక్ మేనేజర్ నితిన్ కుమార్ మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లోనూ అపరిచితులకు ఓటిపి (ఓటిపి)లు,బ్యాంక్ ఖాతా వివరాలు చెప్పకూడదని హెచ్చరించారు. ఆన్లైన్ లావాదేవీల సమయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

**రైతులకు అవగాహన:**

రైతులు బ్యాంకుల ద్వారా పొందే రుణ సదుపాయాలు, ప్రభుత్వ పథకాలపై అప్పన్నపేట సీఈఓ తిరుపతి,వారి సిబ్బంది రైతులకు సమగ్రమైన అవగాహన కల్పించారు.

**పాల్గొన్న ముఖ్యులు:**



ఈ సదస్సులో గ్రామ పంచాయతీ కార్యదర్శి సంతోష్ రెడ్డి,బ్యాంక్ సిబ్బంది,గ్రామ వార్డు సభ్యులు,అధిక సంఖ్యలో రైతులు,గ్రామస్తులు పాల్గొన్నారు.బ్యాంకింగ్ వ్యవస్థలో వస్తున్న మార్పులను గమనిస్తూ,మోసగాళ్ల బారిన పడకుండా ఉండటమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశమని సర్పంచ్ సోమకుమార్ ఈ సందర్భంగా తెలియజేశారు.

# బెల్ట్ షాపులు బంద్

## మునిగడపలో గ్రామస్తుల సమష్టి తీర్మానం

వాస్తవం : జగదేవపూర్





సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం మునిగడప గ్రామంలో బెల్ట్ షాపుల నిర్వహణను పూర్తిగా నిలిపివేయాలని గ్రామస్తులు ఏకగ్రీవంగా నిర్ణయించారు. ఈ మేరకు మంగళవారం గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ ముచపతి బాలయ్య,ఉప సర్పంచ్ మామిండ్ల కిషన్ యాదవ్,వార్డు సభ్యులు,పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ సభలో విస్తృత చర్చ అనంతరం మద్యనిషేధ తీర్మానాన్ని ఆమోదించారు. గ్రామంలో బెల్ట్ షాపుల వల్ల యువత చెడు అలవాట్లకు లోనవడం, కుటుంబాల్లో గొడవలు పెరగడం, శాంతిభద్రతలకు విఘాతం కలగడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయని గ్రామస్తులు,యువజన సంఘాల సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామంలో మద్యం విక్రయాలపై పూర్తి నిషేధం విధించాలని, అక్రమ విక్రయాలను ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆమోదించిన మద్యనిషేధ తీర్మానాన్ని ఎక్సైజ్ అధికారులకు అందజేశారు.గ్రామంలో ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామాభివృద్ధి, సామాజిక ప్రశాంతత కోసం ఈ నిర్ణయం తీసుకున్నామని గ్రామ పెద్దలు తెలిపారు.గ్రామ సర్పంచ్ బాలయ్య , ఉప సర్పంచ్ మామిండ్ల కిషన్ యాదవ్, వార్డు సభ్యులు బాలస్వామి, గుర్రం శ్రీధర్, జగదీష్, చందు, సలేంద్రి కరుణాకర్, కవిత గ్రామస్తులు, యువకులు, నాయకులు పాల్గొన్నారు.

# పప్పు ధాన్యాలతోనే సంపూర్ణ ఆరోగ్యం

వాస్తవం : జగదేవపూర్



విజ్ఞాన కేంద్రం అద్వర్యంలో ప్రపంచ పప్పుధాన్యాల దినోత్సవంను ఆలీరాజపేట్ గ్రామం జగదేవపూర్ మండలంలో నిర్వహించడం జరిగింది. ఈ సంవత్సరం ప్రపంచ పప్పుధాన్యాల దినోత్సవం నినాదం "పోషకాహారం మరియు స్థిరమైన భవిష్యత్తు కోసం పప్పుధాన్యాలు". ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, సిద్దిపేట శాస్త్రవేత్త పల్లవి మాట్లాడుతూ మానవ ఆరోగ్యానికి అత్యంత ఆవశ్యకమైన పోషకాలను అందించే పప్పుధాన్యాల ప్రాముఖ్యతను తెలియజేస్తూ, ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 10న 'ప్రపంచ పప్పుధాన్యాల దినోత్సవం'జరుపుకుంటున్నాము.పప్పు ధాన్యాలు అధిక ప్రోటీన్,ఫైబర్,విటమిన్లు మరియు ఖనిజాలను కలిగి ఉంటాయి ఇవి గుండె ఆరోగ్యానికి,షుగర్ నియంత్రణకు,రోగనిరోధక శక్తిని పెంచడానికి తోడ్పడతాయి మరియు పప్పుధాన్యాల సాగు తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలను తెచ్చిపెడుతుంది. ఇవి మట్టిలో నత్రజనిని స్థిరీకరించి, భూమి సారాన్ని పెంచుతాయి, ఆహార భద్రతను పెంపొందించడంలో మరియు పోషకాహార లోపాన్ని నివారించడంలో పప్పుధాన్యాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. రైతులు కందులు, మినుములు, పెసర్లు వంటి పంటల ద్వారా అధిక ఆదాయం పొందుతున్నారు. రైతులు రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, పప్పుధాన్యాల సాగును ప్రోత్సహించాలి. వరి, పత్తి వంటి పంటలకు బదులుగా లేదా అంతర పంటలుగా అపరాలను సాగు చేయడం ద్వారా తక్కువ నీటితో, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందవచ్చునని తెలిపారు. ఈ సందర్భంగా శనగలో కొత్తరకమైనటువంటి యాంత్రిక రణకు అనువైన NBeG-776 అనే రకాన్ని రైతు పొలంలో క్షేత్ర ప్రదర్శన నిర్వహించడం జరిగింది. NBeG-776 శనగ రకం కిష్టయ్య రైతు పొలంలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, సిద్దిపేట వారి ఆధ్వర్యంలో పరీక్షించడం జరిగింది. NBeG-776 అనే రకము నిటారుగా పెరగడమే కాకుండా, కాయ పైకి కాయడం వలన మెషిన్ హార్వెస్టింగ్ చేసుకోవడానికి అనువైనటువంటి రకము, అంతేకాకుండా ఎండు తెగుల్ని సమర్థవంతంగా తట్టుకొని ఎనిమిది నుంచి పది క్వింటాళ్ల దిగుబడి వస్తుందని మరియు గింజ బరువు అధికంగా ఉంటుందని తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం,సిద్దిపేట శాస్త్రవేత్త పల్లవి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వసంత రావు గారు, వ్యవసాయ విస్తరణ అధికారిని శరణ్య, గ్రామ సర్పంచ్ రాచమల్ల ఎల్లేష్ గారు మరియు ఆలీరాజ్ పేట్ గ్రామ రైతులు 50 మంది పాల్గొన్నారు.

## అతిరుద్ర మహా యాగంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వాస్తవం : గంభీరావుపేట



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో అతిరుద్ర మహా యాగంలో భాగంగా కాశీ విశ్వనాథ మందిర్ ప్రధాన అర్చకులు శ్రీకాంత్ జోషి ఆధ్వర్యంలో అభిషేకం నిర్వహించగా వేములవాడ శాసన సభ్యులు ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ పాల్గొన్నారు.అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి ఆశీస్సులతో లోక కళ్యాణం జరగాలని,ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని ఎలాంటి ఆటంకాలు లేకుండా రాజన్న ఆలయ విస్తీర్ణ,అభివృద్ధి పనులు జరగాలని స్వామివారిని వేడుకున్నారు.

## మానవసేవే - మాధవ సేవ

# నాయిబ్రాహ్మణుడి సమాజ సేవ



చర్ల : వాస్తవం

మానవసేవే మాధవసేవ" అంటే తోటి మనుషులకు చేసే సహాయం,భగవంతుడికి చేసే సేవతో సమానమని అర్థం.దేవుడు ప్రతి మనిషిలోనూ ఉంటాడని, ఆపదలో ఉన్నవారికి అండగా,నిలవడం అత్యున్నతమైన దైవారాధన అని.సత్యం,ప్రేమ,దయతో కూడిన నిస్వార్థ సేవను గోరింట్ల వెంకటేశ్వరరావు లాంటివారు ఆచరించి చూపారు.మండల కేంద్రం రఘు థియేటర్ రోడ్డులో స్థానికంగా నాయి బ్రాహ్మణ వృత్తి నిర్వహిస్తున్న గోరింట్ల వెంకటేశ్వరరావు కులవృత్తి చేసుకుంటూ నివసిస్తున్న ఆదర్శప్రాయమైన సేవా కార్యక్రమం నిర్వహించారు. గోరింట్ల వెంకటేశ్వరరావు. పాత చర్ల సమీపంలో మతి స్థిమితం లేక ఒక వ్యక్తికి జుట్టు బాగా పెరిగి ఊడలు కట్టి ఉంది.ఆ వ్యక్తి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల సమక్షంలో గుండు చేశారు.ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ సేవా నేనుసాక్షాత్తు పరమేశ్వరుడి సేవాగా భావిస్తున్నానని.నా వృత్తి ద్వారా ఈచిన్న సహాయం నాకు సంతోషం కలిగించింది.అని అన్నారు,ఇలాంటి కార్యక్రమాలుమరిన్ని చేయాలనిఆకాంక్షించారు.నాయి బ్రాహ్మణుడి ఈ చిన్న ప్రయత్నం సమాజానికి ఇలాంటి సేవ కార్యక్రమాలు మరెన్నో చేయాలని స్థానికులు అంటున్నారు.

## స్వేచ్ఛాయుత ఎన్నికలే మా లక్ష్యం

### నిర్భయంగా ఓటు వేయండి

### నర్సాపూర్ సీఐ జాన్ రెడ్డి ఎస్సై రంజిత్ రెడ్డి

నర్సాపూర్ : వాస్తవం




నర్సాపూర్ నియోజకవర్గం మున్సిపల్ ఎన్నికల నేప థ్యంలో ప్రజలు ఎటువంటి భయాందోళనకు గురికాకుండా స్వేచ్ఛయుత వాతావరణం లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సిఐ జాన్ రెడ్డి ఆదే శాల మేరకు మంగళవారం నర్సాపూర్ పట్టణ మున్సిపాలిటీ పరిధిలో భారీ పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ జాన్ రెడ్డి పలు కీలక అంశాల ను వెల్లడించారు. ఓటర్లను భయభ్రాంతులకు గురిచేసి నా లేదా మద్యం డబ్బు వంటి అంశాలు చూపి ప్రభా వితం చేయాలని చూసిన చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎన్నికల సమయంలో అసాంఘిక కార్యలాపాలకు పాల్పతే వారిపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు తెలిపారు. రాజకీయ నాయకులు ఎవరైనా ఎన్నికల కమిషన్ జారీ చేసిన నిబంధనలను అతిక్రమిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.ప్రజలు ధైర్యంగా ముందుకు వచ్చి ప్రజాస్వామ్యం పండు గలో పాల్గొనాలని శాంతి భద్రత పరిరక్షణకు పోలీసు లు ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నారని సిద్ధంగా ఉన్నారు ఈ కవాతు ద్వారా భరోసా కల్పించారు.ఈ కార్యక్ర మంలో ఎస్సై రంజిత్ రెడ్డి ఏఎస్ఐలు పోలీస్ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 12న చేపట్టనున్న

# దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

**సుంకర రామ్మోహన్ రావు**

వాస్తవం : రాజేంద్రనగర్

కార్మికులకు రైతులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన చట్టాల రద్దును కోరుతూ ఈ నెల 12 న చేపట్టనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (సి డబ్ల్యు ఎఫ్ ఐ-సి ఐ టి యు) జాతీయ ఉపాధ్యక్షుడు సుంకర రామ్మోహన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ లోని ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ... కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజలు, కార్మికుల హక్కులను కాలరాయడమే పనిగా పెట్టుకుందన్నారు. అంతేకాక కార్మికులకు చెందాల్సిన రాష్ట్ర హక్కులను హరిస్తూ చట్టాలను చేసిందని విమర్శించారు. అత్యంత ప్రమాదకరమైన నాలుగు లేబర్ కోడ్ ల అమలుకు పూనుకుందన్నారు. కార్మికులకు వ్యతి రేకమైన విద్యుత్ సవరణ బిల్లు-2025, విత్తన బిల్లు, వీబీ-జి రామ్ జీ చట్టం తోపాటు బీమా రంగంలోకి 100% విదేశీ పెట్టుబడులకు కేంద్ర ప్రభుత్వం అనుమ తి ఇవ్వడం సిగ్గుచేటన్నారు. అణు రంగంలోకి ప్రైవేటు కంపెనీలకు అనుమతిస్తూ అణు చట్టం చేయడం దారు ణమని వాపోయారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను తుంగలో తొక్కిందన్నారు. భవన నిర్మాణ కార్మికుల 1996 కేంద్ర చట్టం, 1979 అంతర్రాష్ట్ర వలస కార్మికుల చట్టాలను రద్దు చేసిందని మండిపడ్డా రు. తెలంగాణ రాష్ట్ర వెల్ఫేర్ బోర్డులో 26 లక్షల 50 వేల మంది కార్మికుల పేర్లు నమోదయ్యాయని సూచిం చారు. 15 లక్షల మంది కార్మికులే లైవ్లో ఉన్నారని తెలి పారు. రూ.6000 కోట్ల సెస్ వసూలైతే కార్మికులకు ఇచ్చింది కేవలం రూ.1,500 కోట్లు మాత్రమే నని ఆరో పించారు. సుమారు రూ.3000 కోట్లు ఇతర పథకాలకు అక్రమంగా దారి మళ్ళించారని పేర్కొన్నారు. బోర్డులో నిధులు పుష్కలంగా ఉన్నాయని తెలిపారు. కేంద్ర చట్టం ప్రకారం పెన్షన్ స్కాలర్షిప్, అడ్డాల సదుపాయాలు, సొం త ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం లాంటి పథకాలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫల మైందని దుయ్యబట్టారు. కార్మికులకు ఉపయోగం లేని సిపిస్సి హెల్త్ సెంటర్లకు రూ.350 కోట్లు అక్రమంగా దారి మళ్ళించి కార్మికుల నోట్లో మట్టి కొట్టారని ఆరోపిం చారు. ఇలా ప్రతి విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులను చిన్న చూపు చూస్తున్నాయని విమర్శించారు. వారిని అనగతొక్కుతూ కక్షపూరితంగా వ్యవహరించడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటికి వ్యతిరేకం గా కేంద్ర కార్మిక సంఘాలు, రైతు వ్యవసాయ కార్మిక సంఘాలు 2026 ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెతో కేంద్రానికి బుద్ధి చెప్పాలన్నారు. సమ్మెలో భవన నిర్మాణ కార్మికులంతా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.



# తెర వెనుక పురపోరు ప్రచారం

**కాళ్ళభేరాలు డబ్బులు పంపిణీ**

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి తెరపడగా...తెర వెనుక ప్రచారాన్ని ప్రారంభించారు. బుధవారం మున్సిపల్ ఎన్నికలు నిర్వహిస్తుండగా ఓట్ల కోసం మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థులు ఓటర్లకు స్వయాన వెళ్లి డబ్బు, మద్యం నజరానాలతోపాటు కాళ్ళభేరాలకు దిగారు. దండం పెడతా కాళ్లు మొక్కుతా ఈ ఒక్కసారి ఓటు వేసి గెలిపించాలని అభ్య ర్థులు ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ఎన్నికల్లో తమ అభ్య ర్థులను గెలిపేందుకు గ్రూపు రాజకీయాలు ఊపందు కున్నాయి.మున్సిపల్ సిట్టింగ్ కౌన్సిలర్ అభ్యర్థులు మళ్లీ ఎన్నికల అభ్యర్థులుగా నిలిచారు. నూతన అభ్య ర్థులు తనకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను బ్రతిమిలా డుతున్నారు.తమ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపిం చాలని రాజకీయ పక్ష నాయకులు తెర వెనుక రాజకీ యాలు తిప్పుతున్నారు. మున్సిపల్ చైర్మన్ గిరి కి తమ పార్టీకే ఓట్లు వేయాలని ఎర పెడుతున్నారు. సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ చైర్మన్ గిరి బిఆర్ఎస్ పార్టీ రెండు పర్యాయాలు కైవసం చేసుకుంది. తాజా ఎన్నిక ల్లో తమ పార్టీ చైర్మన్ గిరి కైవసం చేసుకునేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. అధికార పార్టీ కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల,వేములవాడ మున్సిపల్ చైర్మన్ గిరి కైవసం చేసేందుకు గురి పెట్టింది. సిరిసిల్ల,వేములవాడ మున్సిప ల్ గత ఎన్నికల్లో గెలిచిన బిజెపి కౌన్సిలర్లను పెంచి చైర్మన్ గిరి కోసం కన్ను వేశారు.గత సిరిసిల్ల మున్సిపల్ చైర్మన్ గిరి పద్మశాలి లకు ఓటు బ్యాంకుతో చైర్మన్ పదవి కైవసం చేసు కున్నారు. ఈసారి మరోసారి అదే సామాజిక వర్గానికి చైర్మన్ గిరి కైవసం చేసేందుకు శ్రమిస్తున్నారు. వేములవాడ మున్సిపల్ చైర్మన్ గిరి రెండు పర్యాలు మున్నూరు కాపులే కైవసం చేసుకున్నారు. ఈ సారి ఎన్నికల్లో మరోసారి చైర్మన్ గిరి కైవసం పాచికలు కదులుతున్నారు. రిజర్వేషన్ జనరల్, మహిళ, బీసీ జనరల్, బీసీ మహిళ రిజర్వేషన్ అనుకూలిస్తే సిరిసిల్ల మున్సిపల్ పద్మశాలి కులానికి, వేములవాడ మున్సిపల్ చైర్మన్ మున్నూరు కాపులకే పట్టాభిషేకం చేసుకోవడం తప్పదు.

## యూరియాకు ఓటీపీ

# నిబంధనలు ఎత్తివేయాలి

వాస్తవం : గంభీరావుపేట



గంభీరావుపేట మండల కేంద్రంలో జాతీయ మాలల ఐక్య వేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం వి లేకరుల సమావేశంలో మాట్లా డుతూ,యూరియాకు ఓటిపి నిబం ధనలు ఎత్తివేయవలసిన బాధ్యత ఎంతైనా ఉంది. రైతులు అయోమయానికి గురవుతున్నారు కావున కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను గందరగోళానికి గురి చేయవద్దని, ఏ రాష్ట్రంలో లే ని నిబంధనలు తెలంగాణ రాష్ట్రంలో ఓటీపీ నిబంధనలు పె ట్టడం వల్ల చదువుకున్న వారికే ఈ యొక్క ఓటిపి నిబంధన లు అర్థం కావడం లేదు. చదువుకొని రైతులకు ఏ రకంగా అర్థమయితదని రైతులు యూరియాఅవసరం ఉన్నంత మట్టుకే తీసుకోవడం జరుగుతుంది. కావున తెలంగాణ రాష్ట్ర ము ఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రివ ర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఓటీపీ నిబంధనలు ఎత్తివే యవలసిన బాధ్యత ఎంతైనా ఉందని జాతీయ మాల ఐక్యవే దిక సిరిసిల్ల జిల్లా అధ్యక్షులుదోసల చంద్రం ప్రభుత్వాన్ని కోరారు.

# పదవుల కోసం కాదు.. ప్రజల కోసం పోరాటం

**వార్డుల్లోమార్పు కోసమే.జనసేన నినాదంజనసేన పై పెరుగుతున్న ప్రజాభిమానం**

వాస్తవం : చెన్నూర్ ఆర్సి

చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో జనసేన పార్టీ దూకుడు రోజురోజుకూ పెరుగుతోంది.ప్రజా సమస్యలే ఎజెండాగా ముందుకు సాగుతున్న జనసేనకు ప్రజలు భారీగా మద్దతు ప్రకటిస్తున్నారు. ఈ డివిజన్లో జనసేన ఆశయాలను గల్లీ గల్లీకి చేరవేస్తూ నాయకుడు సిద్ధు తనదైన శైలిలో రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపును సాధిస్తున్నారు.సిద్ధు అంటే మాటల్లో కాదు... చర్యల్లో ఏ సమస్యకైనా పోరాడడానికి సిద్ధమని సమస్యలు విన్న వెంటనే స్పందించడం, అధికారుల చుట్టూ తిరగకుండా నేరుగా ప్రజల పక్షాన నిలబడి ప్రశ్నించడం ఆయన తత్వం. డ్రైనేజీ సమస్యల నుంచి తాగునీరు, రోడ్లు, పేదల ఇళ్ల వరకూ ప్రతి అంశంపై పోరాటమే ఆయుధంగా ముందుకు సాగుతున్నారు. దీంతో 11వ వార్డు ప్రజల్లో ఆయనపై విశ్వాసం బలంగా పాతుకుపోయింది. ఇక జనసేన ప్రత్యేకతను చాటిచెప్పేలా "గాజు గ్లాసు పై అనే వినూత్న ప్రచార కార్యక్రమం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఏది దాచకుండా, నిజాన్ని నిజంగా ప్రజల ముందుంచాలన్న పారదర్శక రాజకీయ సందేశానికి ఇది ప్రత్యక్ష నిదర్శనం. గాజు గ్లాసు లాంటి స్వచ్ఛమైన పాలన కావాలన్న ఆలోచన ప్రజల్లో బలంగా రేకెత్తిస్తోంది. డబ్బు రాజకీయాలకు దూరంగా, నైతిక విలువలతో సాగుతున్న జనసేన ప్రయాణానికి ఈ కార్యక్రమం అద్దం పడుతోంది.11వ వార్డులో జనసేన పోరాటం పదవుల కోసం కాదు -- ప్రజల హక్కుల కోసం అని మరోసారి రుజువు అవుతోంది. అధికారం ఉన్నా లేకపోయినా ప్రజల గొంతుకగా నిలబడటమే జనసేన బలం. యువత, మహిళలు, కార్మికులు, మధ్యతరగతి వర్గాలకు సమాన న్యాయం చేయాలన్న సంకల్పమే సిద్ధు నాయకత్వానికి పునాది అని స్థానికులు స్పష్టం చేస్తున్నారు.జనసేన ఉద్యమానికి 11వ వార్డు కేంద్ర బిందువుగా మారుతోందని రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఈ కార్యక్రమం లో సిద్ధూ వెంట నిలిచినా జనసేన నాయకులు రాజా రవికిరణ్.చింటూ శ్రీనాథ్ రఘు సాయికిరణ్ హరీష్ జీవన్ సాయి కార్తీక్ జనగామ చంద్రశేఖర్ విష్ణు మహేష్ రాకేష్ రేవంత్ అక్రమ్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రణాళికాబద్ధంగా చదివి ప్రతిభ చూపించాలి

### చందుర్తి ఎస్ఐ జిల్లెల్ల రమేష్

వాస్తవం : చందుర్తి



విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివి పరీక్షల్లో ప్రతిభ చూపించాలని చందుర్తి ఎస్ఐ జిల్లెల్ల రమేష్ సూచించారు. ఇంటర్నెట్, సోషల్ మీడియాకు దూరంగా ఉండి లక్ష్యాలను సాధించాలని సూచించారు. చందుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం సురక్షిత ఇంటర్నెట్ దినోత్సవ అవగాహన సదస్సు నిర్వహించారు. పరీక్షల సమయం అత్యంత కీలకమైనదని, ఈ సమయంలో విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా ప్రతి నిమిషాన్ని చదువుకే కేటాయించాలని కోరారు. ముఖ్యంగా సెల్ ఫోన్ లు, సోషల్ మీడియా వంటి వ్యాపకాలకు దూరంగా ఉండి క్రమశిక్షణతో కూడిన ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని ఎస్ఐ జిల్లెల్ల రమేష్ సూచించారు. పిలుపునిచ్చారు. ఏకాగ్రతతో చదివినప్పుడే పాఠ్యాంశాలు బాగా గుర్తుంటాయని, ఒత్తిడికి లోనుకాకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ ఏడాది థీమ్ 'స్మార్ట్ టెక్, సేఫ్ ఛాయిసెస్'గురించి వివరిస్తూ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వాడకంలో అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ హెచ్చరించారు. సాంకేతికతను జ్ఞాన సముపార్జన కోసం వాడాలే తప్ప, తప్పుదారి పట్టేందుకు కాదని హితవు పలికారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు.. కళాశాల ప్రిన్సిపాల్ ఎం విజయలక్ష్మి మాట్లాడుతూ.... ఎస్ఐ ఇచ్చిన సూచనలను విద్యార్థులు తూచా తప్పకుండా పాటించి, పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి కళాశాలకు పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం మల్యాల గ్రామంలో యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏజీఎంసురేష్,మల్యాల బ్యాంక్ మేనేజర్ తిరుపతి , చందుర్తి ఎంపీడీవో రాధాగ,చందుర్తి మండల పంచాయతీ అధికారి ప్రదీప్ కుమార్,మల్యాల గ్రామపంచాయతీ సర్పంచ్ శారద,ఉపసర్పంచ్,వార్డు సభ్యులు,కార్యదర్శినరేందర్, గ్రామస్థులతో కలిసి పాల్గొన్నారు. కెవైసీ అప్‌డేషన్,మ్యూల్ అకౌంట్ల నివారణ, సైబర్ మోసాలపై అవగాహన, సురక్షిత బ్యాంకింగ్ పద్ధతులు వంటి ముఖ్యమైన అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

# దొంగతనం కేసులో ఇద్దరు నిందితుల అరెస్ట్

### వెండి ఆభరణాలు స్వాధీనం

వాస్తవం : వేములవాడ




దొంగతనం కేసులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు వేములవాడ రూరల్ సిఐ శ్రీనివాస్ తెలిపారు. కంచు శివ శంకర్,(20), సామల్ల బాలకిషన్ అనే ఇద్దరు దొంగలను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు,30 తులాల వెండి ఆభరణాలను స్వాధీనం చేసినట్లు ప్రకటించారు. ఈసందర్భంగా సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ..బోయినపల్లి మండలం వరదవెల్లి గ్రామానికి చెందిన కొంకటి తిరుపతి ఇంట్లో తేదీ 07. 02.2026 తెల్లవారు జామున గుర్తు తెలియని వ్యక్తులు తాళం పగులగొట్టి ఇంట్లోకి చొరబడి వెండి పూజా వస్తువులను దొంగిలించగా కొంకటి తిరుపతి బోయినపల్లి పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయగా ఎస్.ఐ రమాకాంత్ కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా సంఘటనా స్థలంలో సాక్ష్యాల ఆధారంగా నిందుతులు సిద్దిపేట జిల్లా,చేర్యాల మండలం,ముస్త్యాల గ్రామానికి చెందిన కంచు శివ శంకర్ మరియు సంజీవయ్య నగర్, సిరిసిల్ల,ప్రస్తుతం వేములవాడ సుబాష్‌నగర్ చెందినసామల్ల బాలకిషన్‌గా గుర్తించడం జరిగిందని, వీరిని పట్టుకువడానికి బోయినపల్లి ఎస్.ఐ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చేపట్టగా సాంకేతికత ఆధారంగా నిందుతులను ఈరోజు కోదురుపాక చౌరస్తా వద్ద బస్సు కోసం వేచి ఉండగా అదుపులోకి తీసుకొని వారి వద్ద 30 తులాల వెండి ఆభరణాలు, స్వాధీనం చేసుకొని రిమాండ్ కి తరలించడాంజరిగిందన్నారు.













